ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 40.3। కనిష్ఠం 23.2



ఆదిలాబాద్
జిల్లా వార్తలు

సోమవారం 31 మార్చి 2025



బెట్టింగ్ మహమ్మారి.. యువత పెడదారి!



- జిల్లాలో జోరుగా ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్‌లు
- బెట్టింగ్ మత్తులో చిత్తవుతున్న యువత
- వ్యసనంగా మారిన పందాలు
- ఈజీ మనీ కోసం యువకుల ఆరాటం
- బైక్‌లు, ఫోన్‌ల తాకట్టు
- బెట్టింగ్‌లతో తీవ్రంగా నష్టపోయి బలవుతున్న యువత
- పల్లెలకూ పాకిన వైనం
- ఇటీవల ప్రాణాలు బలిగొన్న ఆన్‌లైన్ బెట్టింగ్ ఘటనలు

ఆదిలాబాద్ రూరల్, మార్చి 30(ఆంధ్రజ్యోతి): క్రికెట్ అంటే చిన్నారుల నుంచి యువకులు, పెద్దవారి వరకు కూడా ఇష్టపడని వారుండరు. ఐపీఎల్ ప్రారంభమైందంటే చాలు చిన్నారులు యువకులు ఉద్యోగులు, క్రికెట్ క్రీడా అభిమానులు టీవీలకు అతుక్కుపోతారు. ఐపీఎల్ మ్యాచ్‌లో ఉత్కంఠ భరితమైన మ్యాచ్‌లను చూస్తూ కేరింతలు కొడతారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా.. మరి కొంతమంది ఈ విధంగా క్రికెట్‌ను చూస్తూ సంతోష పడకుండా.. ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతూ ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ బెట్టింగ్‌ల జోరు ఇప్పుడు పట్టణం నుంచి పల్లెల దాకా పాకింది. ప్రధానంగా ఈ బెట్టింగ్‌లో యువత ఎక్కువగా ఉంటుండడం ఆందోళన కలిగిస్తోంది. ఈ బెట్టింగ్‌కు అలవాటు పడి మరికొందరు ప్రాణాల మీదకు సైతం తెచ్చుకుంటున్నారు. ఇలా క్రికెట్ బెట్టింగ్ భూతం అన్ని వర్గాల వారిని ప్రభావితం చేస్తోంది.

అర చేతిలోనే బెట్టింగ్ దందా

నేటి ఆధునిక కాలంలో ప్రతీఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్ వినియోగం పెరిగి పోయింది. దీంతో ఆన్‌లైన్‌లో బెట్టింగ్ యాప్‌లు పుష్కలంగా ఉంటున్నాయి. దీని వల్ల అధిక శాతం క్రికెట్ అభిమానులు ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌లో మునిగిపోతున్నారు. సెలబ్రిటీలు కూడా వీటిని ప్రమోట్ చేస్తుండడంతో ఐదేళ్లుగా ఈ యాప్‌లు భారీగా పెరిగాయి. గతంలో క్రికెట్ చూస్తూ ఆటగాళ్లను అనుకరిస్తూ మైదానంలో క్రికెట్ ఆడే యువత ఇప్పుడు కొత్త రూట్‌ను ఎంచుకుంటోంది. మైదానంలో ఆడాల్సిన క్రికెట్‌కు ఫుల్‌స్టాప్ పెట్టేసి.. అర చేతిలో ఉన్న సెల్ ఫోన్‌లో లేదంటే టీవీల ముందు చేరి బెట్టింగ్ అనే మహమ్మారిని తమ జీవితంలోకి ఆహ్వానించి అటు ఆరోగ్యపరంగా, ఇటు ఆర్థిక పరంగానే కాకుండా తల్లిదండ్రులను సైతం క్షోభకు గురిచేస్తున్నారు. అంతేకాండా ప్రతియేటా మార్చి, ఏప్రిల్‌లో నిర్వహించే ఐపీఎల్‌తో యువత పెడదోవ పడుతోంది. ఈజీగా మనీ సంపాదనే ధ్యేయంగా బెట్టింగ్ వైపు అడుగులేస్తూ జేబులను ఖాళీ చేసుకుంటున్నారు.

పల్లెలకు పాకిన మహమ్మారి

క్రికెట్ బెట్టింగ్ అనేది గతంలో ముఖ్యమైన పట్టణాలకే పరిమితమైన ఈ వికృత క్రీడ.. ఇప్పుడు పల్లెలకూ కూడా పాకింది. మ్యాచ్ జరిగే సమయంలో యువత చేతిలో డబ్బులు లేకపోతే తల్లిదండ్రులు ప్రేమతో ఇచ్చిన బైక్‌లు, సెల్ ఫోన్ లేదా బంగారు గొలుసులను తాకట్టు పెట్టి మరీ బెట్టింగ్‌లు కాస్తున్నారు. పట్టణంలోనే కాకుండా జిల్లాలోని చాలా గ్రామాల్లో ఇదే తంతు నడుస్తోంది. తాను కట్టిన జట్టు, ప్లేయర్‌లో గెలవాలనే ఆకాంక్షతో చదువులను సైతం పక్కన పెట్టి

(తరువాయి 6వ పేజీలో...)

బెట్టింగ్‌కు బలైన యువకుల వివరాలిలా..



● ఆన్‌లైన్‌లో ఓ బెట్టింగ్ వెబ్ సైట్ ఇదీ..

1. ఆదిలాబాద్ పట్టణంలో గత సంవత్సరం ఓ ప్రైవేట్ స్కూల్ టీచర్ ఆన్‌లైన్‌లో గేమ్ ఆడి రూ.లక్షల్లో నష్టపోవడంతో అప్పుల పాలై ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ వ్యక్తి బెట్టింగ్‌కు బానిసై.. అప్పుల ఊబిలో చిక్కుకున్నాడు. దీంతో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోవడంతో.. పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయనకు ఇద్దరు పిల్లలన్నారు. కాగా ఆ కుటుంబం పెద్దదిక్కును కోల్పోయింది..
2. జైనథ్ మండలంలోని పిప్పర్‌వాడకు చెందిన ఓ యువకుడు.. జనవరిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ యువకుడు ఆన్‌లైన్‌లో బెట్టింగ్ వ్యసనానికి గురై డబ్బులు పోగొట్టుకోవడంతో మనస్తాపంతో ఉరి వేసుకున్నాడు. చేతికందిన కొడుకు దూరం కావడంతో ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. వీరే కాకుండా జిల్లాలో చాలా మంది యువకులు ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌కు బానిసై.. రూ.లక్షల్లో డబ్బులు పోగొట్టుకొని అప్పుల పాలై ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కష్టపడితినే సంపాదనా..

: మస్కురి పోతన్న, ప్రముఖ వ్యాపార వేత్త



కష్టపడే తత్వాన్ని మర్చిపోయి.. యువత సహా కొందరు ఉద్యోగులు కూడా అనతి కాలంలోనే లక్షలు వచ్చేలా ఈజీ మనీకి అలవాటు పడ్డారు. ఈ క్రమంలోనే బెట్టింగ్ లాంటిది పెద్ద వ్యసనమయిపోయింది.. లక్షలు నష్టపోయిన తర్వాత ఇక అది ఓర్చుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దీంతో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయి.. ప్రస్తుతం బాధిత వ్యక్తుల నుంచైనా పాఠాలు నేర్చుకొని అన్ని వర్గాల ప్రజలు.. ఈ బెట్టింగ్ వ్యసనాన్ని పూర్తిగా వదులుకోవాలి. అప్పుడు వేరే దారి లేక బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు తమ దుకాణాలు బంద్ చేసుకుంటారు.. ప్రభుత్వాలు కూడా మరింత కఠినంగా వ్యవహరిస్తేనే బెట్టింగ్ యాప్‌లను అరికట్టగలం.

పిల్లల ప్రవర్తన గమనించాలి

: డాక్టర్ ఓం ప్రకాష్, మానసిక వైద్య నిపుణులు



ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌కు అలవాటుపడే వారిని కుటుంబీకులు జాగ్రత్తగా గమనించాలి. పిల్లల ప్రవర్తనలో మార్పు వచ్చినప్పుడు ఫోన్‌లు పరిశీలించాలి. వారిని ఒంటరిగా ఉంచే ప్రయత్నం చేయకూడదు. బెట్టింగ్ అనేది ఓ మత్తు లాంటిది. దీనిని 'సైకలాజికల్ గ్యాంబ్లింగ్ ' అంటారు. పిల్లలు, పెద్దలు గానీ తరచూ ఏదో కారణాలతో డబ్బులు అడుగుతున్నా, ఖర్చు చేస్తున్నా ఓ కన్నేసి ఉంచాలి. బెట్టింగ్‌లో కొంత డబ్బు కోల్పోయినా.. మళ్లీ రావొచ్చన్న ఆశ వారిని నిలవనీయదు. ఈ మహమ్మారి నుంచి నుంచి బయటికి రాలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఎక్కువ మొత్తంలో అప్పులు చేయడం, రాత్రంతా ఫోన్‌లో గడుపుతూ ఆందోళనతో కనిపించడం వంటి వాటిని కుటుంబీకులు గుర్తించి వారిని నియంత్రించాలి.

బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

: డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి



ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌కు దూరంగా ఉండాలి. నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా బెట్టింగ్‌కు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవు. బెట్టింగ్‌కు పాల్పడిన లేదా ప్రోత్సహించిన వారిపై గేమింగ్ యాక్ట్ కింద కేసులు చేస్తాం. బెట్టింగ్ వారిని పట్టుకునేందుకు పోలీసు బృందాలను ఏర్పాటు చేసుకున్నాం. బెట్టింగ్ పాల్పడే వారి సమాచారం సేకరిస్తున్నాం. ప్రజలు కూడా ఎక్కడైనా ఆన్‌లైన్‌లో బెట్టింగ్ జరిగితే సమాచారం అందించాలి.

ఫటా..ఫట్...

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

: తిరుపతి, ఎస్సై, ఇచ్చోడ



ఆంధ్రజ్యోతి: మద్యం తాగి వాహనాలు నడిపితే ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

ఎస్సై: మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రతీరోజు సాయంత్రం ప్రధాన రహదారిపై డ్రంకన్ డ్రైవ్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నాం. వారికి జరిమానాతో పాటు న్యాయాధికారి అనుమతితో జైలు శిక్షను విధించడం జరుగుతుంది. ఎట్టి పరిస్థితుల్లో మద్యం తాగి వాహనాలను నడుపరాదు.

ఆంధ్రజ్యోతి: వాహనాలు హెల్మెట్, రిజిస్ట్రేషన్ పత్రాలు లేకుంటే చర్యలు తీసుకుంటున్నారా?

ఎస్సై: వాహనదారులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ పత్రాలను కలిగి ఉండాలి. వాహనాలకు నెంబర్ ప్లేట్ కూడా ఉండాలి. రోజు ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారు హెల్మెట్ తప్పక ధరించాలి. హెల్మెట్ లేని పక్షంలో జరిమానా విధిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: మద్యం తాగి వాహనాలు నడిపే వారికి మీరు ఇచ్చే సందేశం ఏమిటి?

ఎస్సై: మద్యం తాగి వాహనాలను నడుపరాదు. మద్యం మత్తులో ప్రమాదాలు ఎక్కువ జరిగే అవకాశం ఉంటుంది. వాహనదారులు ప్రమాదం జరిగిన అనంతరం బాధపడితే ప్రయోజనం ఉండదు. మద్యం ఎట్టి పరిస్థితుల్లో ఆరుబయట తాగరాదు. వాహనాలు నడిపే టప్పుడు ముఖ్యంగా పాటించాలి.

ఆంధ్రజ్యోతి: రహదారి పక్కనే దాబాల్లో మద్యం దొరుకుతుంది. మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్సై: రహదారి వెంబడి ఉండే దాబాలలో మద్యం విక్రయించరాదు, సేవించరాదు. దాబాలలో మద్యం తాగడం, విక్రయించడం వంటి చర్యలు చేపట్టకూడదని దాబా యజమానులకు సూచించడం జరిగింది. దాబాలలో మద్యం విక్రయం, సేవించడం జరిగితే దాబా యజమానిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా దాబాలను సీజ్ చేయడం జరుగుతుంది.

- ఇచ్చోడ, మార్చి 30(ఆంధ్రజ్యోతి)



లక్కారంలో ఉగాది సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్



రాజురలో వ్యవసాయ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

జిల్లాలో ఘనంగా ఉగాది సంబురాలు

● ప్రధాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు ● పలుచోట్ల పంచాగ శ్రవణం ● ఉగాది పచ్చడి వితరణ ● వ్యవసాయ పనులకు శ్రీకారం

ఉట్నూర్, మార్చి 30(ఆంధ్రజ్యోతి): శ్రీవిశ్వవసు నామ సంవత్సరం ప్రారంభం సందర్భంగా ఉగాది సంబరాలను ఆదివారం ఏజెన్సీ ప్రాంత ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. తెలుగు నూతన సంవత్సరం ప్రారంభం పురస్కరించుకుని ప్రజలు ఉదయమే ఆలయాలకు చేరుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఉగాది సందర్భంగా ఉట్నూర్ మండలం లక్కారంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉగాది సంబరాల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. అంతేకాకుండా ఉగాది సందర్భంగా ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మర్సకోల తిరుపతి, రాదాబాయి, కడమండ్ల రాజమణి, మరసుకోల సరస్వతి, రాజారాం, గొల్లపల్లి శ్రీనివాస్, గంగాధర్, గంట విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ ఉట్నూర్ మండల కేంద్రంలోని హనుమాన్ మందిరం, అయ్యప్ప దేవాలయాలను సందర్శించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఉగాది నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలు, రైతులు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని దేవుళ్లను కోరుకున్నట్లు తెలిపారు.



ఆదిలాబాద్ రూరల్ మండలం తంతోలి గ్రామంలో ఉగాది పచ్చడిని పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

● అరక పట్టిన బోథ్ ఎమ్మెల్యే అనిల్

నేరడిగొండ: ఉగాది నూతన తెలుగు సంవత్సరాది పండుగను మండలంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని రాజుర గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకొని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తన వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి నాగలి పట్టి అరక దున్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. నియోజకవర్గ ప్రజలందరూ పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. అలాగే, మండల కేంద్రంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తన నివాసంలో ఉగాది పండుగ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. తెలుగు సంవత్సరాది పండుగను పురస్కరించుకొని సాంప్రదాయబద్ధంగా, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

● గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి : జోగు రామన్న

ఆదిలాబాద్ రూరల్: గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని, క్రీడా పోటీలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని.. మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలం తంతోలి గ్రామంలో గ్రామ యూత్ సభ్యులు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. కార్యక్రమంలో నాయకులు జగదీష్, కుమ్ర రాజు, ఇజ్జగిరి అశోక్, అజయ్, వంశీకృష్ణ, శ్రీకాంత్, ప్రశాంత్ పాల్గొన్నారు. అలాగే, షడ్రుచుల సమ్మేళనం ఉగాది పండుగని, తెలుగు నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని మాజీ మంత్రి జోగురామన్న అన్నారు. ఆదివారం పండగ సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పాల్గొని ప్రజలకు ఉగాది పచ్చడి పంపిణీ చేస్తూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

(మరిన్ని వివరాలు 6వ పేజీలో...)



ఆదిలాబాద్‌లో ఈద్గా వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ

గోపాలకృష్ణ మఠాన్ని సందర్శించిన ఎస్పీ

ఆదిలాబాద్ రూరల్, మార్చి 30(ఆంధ్రజ్యోతి): ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీగోపాలకృష్ణ రామచంద్ర ఆలయాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలను ఎస్పీ పరిశీలించారు. ఆలయ విశిష్టతను మఠాధిపతి యోగానంద సరస్వతి ఎస్పీకి వివరించారు. అంతకుముందు ఎస్పీకి వేదపండితులు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు.

● ఈద్గా వద్ద ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని ఈద్గా వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. ఆదిలాబాద్‌లోని అన్ని మసీదు ముఖ్యమైన ప్రదేశాలలో పికెట్స్ ఏర్పాటు చేశామన్నారు. ఆదివారం స్థానిక ఈద్గా మైదానాన్ని ఎస్పీ సందర్శించారు. ఈద్ నమాజ్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ తరఫున అవసరమైన ఏర్పాటు చేపట్టాలన్నారు.

గోర్‌బాలి భాషను గుర్తించడం పట్ల హర్షం

ఉట్నూర్, మార్చి 30(ఆంధ్రజ్యోతి): బంజారా ప్రజలు మాట్లాడే గోర్‌బోలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యుల్‌లో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానించడం సంతోషకరమని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ భీమ్‌రావ్, లంబాడా జేఏసీ నాయకులు రాంకిషన్ నాయక్, బానోత్‌రామారావులు అన్నారు. ఆదివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ ఐబీ చౌరస్తాలో ముఖ్యమంత్రి మంత్రులు, ఎమ్మెల్యేల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 40 లక్షలకు పైగా ఉన్న లంబాడి గిరిజనుల భాషను గుర్తించి ప్రత్యేక హోదా కోసం తీర్మాణించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. గోర్‌బోలీ భాషను పాఠ్యపుస్తకంలో పొందుపరచి గిరిజనులకు 10శాతం రిజర్వేషన్‌లను కల్పించాలన్నారు. అనంతరం శ్యామ్‌నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బంజారా లంబాడి ప్రజల గోర్‌బోలి భాషను గుర్తించినందుకు ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా గోర్‌బోలి భాషను 8వ షెడ్యుల్‌లో వెంటనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవీందర్, సుధాకర్, గడ్డంప్రకాష్, రమేష్, వసంతరావు, గణేష్, గంగారాం నాయక్, శైలేందర్, జాదవ్ మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలో గిరి గ్రామాల అభివృద్ధి

బోథ్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తరువాత ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన గ్రామాలు అభివృద్ధి పథంలో వెళుతున్నాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పి.చంటి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని అందూర్ గ్రామ పంచాయితీలోని నారాయణపూర్ గ్రామంలో ఎన్ఆర్‌ఈజీఎస్ పథకం కింద మంజూరు అయిన ఏడు లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను గ్రామస్థులతో కలిసి ప్రారంభించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో మరిన్ని అభివృద్ధి పనులు జరుగుతాయని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. సీసీ రోడ్లతో పాటు మురుగు నీటి కాలువలు, తాగునీటి వసతులు, కమ్యూనిటీ భవనాల నిర్మాణం జరిగేందుకు ఆస్కారం ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఉమేష్, దన్నూర్(బి) గ్రామ మాజీ సర్పంచ్ భూదేవి, ఆడేల్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమణారెడ్డి, తదితరులు ఉన్నారు.

తాగునీటిని పొదుపుగా వాడుకోవాలి : ఎమ్మెల్యే పాయల

ఆదిలాబాద్ రూరల్, మార్చి 30(ఆంధ్రజ్యోతి): భూగర్భ జలాల స్థాయి భారీగా తగ్గిన నేపథ్యంలో ప్రజలు మంచి నీటిని పొదుపుగా వాడుకోవాలని, వర్షాలు కురిసేంత వరకు ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ కోరారు. ఆదిలాబాద్ పట్టణ పరిధిలోని వార్డులకు మంచినీరు సరఫరా అయ్యే లాండసాంగి వాగు వద్ద పరిసరాలను ఆయన ఇంజనీరింగ్ అధికారులతో పరిశీలించారు. వేసవిలో నీటి సరఫరాకు ఇబ్బంది కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ఇక్కడ ఉన్న పంప్ హౌజ్ గురించి తెలుసుకొని అధిక లోడ్ ఉండే మోటర్లను బిగించేల టెండర్లను పిలిచేల చూడాలని సూచించారు. అనంతరం లాండసాంగ్వి చెరువును పరిశీలించి మున్సిపల్ ప్రిన్సిపల్ కార్యదర్శి దాన కిషోర్‌తో మాట్లాడి నీటి ఎద్దడి గురించి వివరించి సహకారం అందించాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, డీఈ తిరుపతి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు వేదావ్యాస్, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అలాగే, రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో ఎమ్మెల్యే పాయల శంకర్ పాల్గొన్నారు. పండుగ సందర్భంగా స్థానిక వినాయక చౌక్ సరస్వతీ శిశుమందిర్ వద్ద ముందుగా భగవాన్ శ్రీ రామకృష్ణులు, శారదామాత, స్వామి వివేకానంద చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఉగాది పచ్చడి, గూడాలు పంపిణీ చేశారు. పలువురు సమితి సభ్యులుతి, తదితరులు పాల్గొన్నారు.



● లాండసాంగ్వి పంప్ హౌజ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

● ఉగాది పచ్చడిని పంపిణీ చేస్తూ..



పాస్టర్ ప్రవీణ్ పగడాల సంతాప సభ

నేరడిగొండ, మార్చి 30(ఆంధ్రజ్యోతి): మోరియా చర్చిలో ఆదివారం ప్రార్థన అనంతరం పాస్టర్ ప్రవీణ్ పగడాల సంతాప సభ నిర్వహించారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి తీరని లోటు అని అన్నారు. కార్యక్రమంలో పాస్టర్ క్రాంతికుమార్ బక్కూరి, చర్చి విశ్వాసులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం

భీంపూర్, మార్చి 30(ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ సమావేశాల్లో మన్నెవార్ కులస్తులకు కూడా కోలవార్ పీవీటీజీ సర్టిఫికెట్లు జారీ చేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు కోరడంపై మండలంలోని గొల్లగడ్ కొలం గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీష్‌బాబు దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో టేకం గణేష్, సూర్య, రాము, నగేష్ పాల్గొన్నారు.

అఖండ హరినామ సప్తాహ పోస్టర్లు విడుదల

గుడిహత్నూర్, మార్చి 30(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శివాలయంలో ఏప్రిల్ 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నిర్వహించే అఖండ హరినామ సప్తాహ పోస్టర్లను ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యులు విడుదల చేశారు. వారం రోజుల పాటు నిర్వహించే సప్తాహాలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు దరంపాల్ అగర్వాల్, సభ్యులు సంజీవ్, రావరావన్, కేంద్రే మాధవ్, వామన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

వానరాన్ని బతికించిన సిబ్బంది

బోథ్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దన్నూరు గ్రామంలో ఆదివారం ఉదయం కోతి విద్యుత్ షాక్‌కు గురైంది. కోతికి పశు వైద్య సిబ్బంది సకాలంలో స్పందించి ప్రాణాపాయం లేకుండా చేశారు. కోతికి చన్నీటి స్నానం చేయించిన అనంతరం ఇంజక్షన్ ఇచ్చారు. దీంతో కోతికి ప్రాణాపాయం తప్పింది.

ఎస్టీ బాలికల హాస్టల్ విద్యార్థిని మిస్సింగ్‌పై విచారణ

బోథ్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎస్టీ బాలికల హాస్టల్‌లో డిగ్రీ చదువుతున్న ఓ బాలిక మూడురోజుల క్రితం హాస్టల్ నుంచి సబ్బులు కొనుగోలుకని వెళ్లి తిరిగి రాకపోవడంతో బాలిక మిస్సింగ్ అయిందని హాస్టల్ సిబ్బంది హైరానా పడ్డారు. అయితే హాస్టల్ నుంచి వెళ్లిన బాలిక నేరడిగొండ పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యక్షమైంది. ఈ విషయాన్ని ఆంధ్రజ్యోతి పత్రికలో ప్రచురితం కావడంతో ఐటీడీఏ అధికారులు విచారణ చేపట్టారు. రెండు రోజుల క్రితం ఐటీడీఏ ఏటీడబ్ల్యూవో శ్రీనివాస్ హాస్టల్లో విచారణ చేపట్టి నివేదికను సిద్ధం చేసినట్లు సమాచారం మరోవైపు ఐటీడీఏ హాస్టల్లో సరైన నిఘా లేదన్న వాస్తవాన్ని అధికారులు గుర్తించినట్లు తెలిసింది. బాలిక అదృశ్యం పైన విచారణ జరిపిన అధికారులు నివేదికను తయారుచేసి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి చేరవేసినట్లు సమాచారం.

పంచాయతీ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు

ఉట్నూర్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఆదివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎండలు మండిపోవడంతో బాటసారులకు చల్లని నీరు అందుబాటులో ఉంచాలని భావించి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి శంకర్ తెలిపారు. ఠాకూర్‌గోపాల్‌సింగ్, తిరుపతి పాల్గొన్నారు.



చలివేంద్రం ప్రారంభించిన కార్యదర్శి శంకర్

ఆదిలాబాద్‌లో ఘనంగా ఉగాది సంబురాలు


సమావేశంలో పాల్గొన్న యువకులు


నార్నూర్‌లో పంట పొలం పూజలు

సిరికొండ, మార్చి 30(ఆంధ్రజ్యోతి): సిరికొండ మండలంలో పలు గ్రామాల్లో ఆదివారం ఉగాది పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రైతులు తమ తమ వ్యవసాయ క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన పనులను ప్రారంభించారు. ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు పిండి వంటలు షడ్రుచుల ఉగాది పచ్చడితో పండగను ఘనంగా జరుపుకున్నారు. ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు చేసి పంచాంగ శ్రవణం చేపట్టారు.

తాంసి : ఉగాది పండుగను ఆదివారం తాంసి మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో రైతులు ఘనంగా జరుపుకున్నారు. కష్టాలు, నష్టాలు పక్కనపెట్టి కొత్త సంవత్సరం లోకి అడుగు పెట్టారు. తెల్లవారుజామున నాలుగు గంటలకే రైతులు వారి పంట పొలాల్లోకి వెళ్లి అక్కడ పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. అనంతరం ఎవరికి తోచిన రీతిలో వారు తీపి వంటకాలు చేసుకొని నలుగురికి వడ్డించారు. ఉగాది పండుగ పర్వదినం సందర్భంగా ఆలయాలు భక్తులతో సందడిగా కనిపించాయి. ఉగాది పండుగను పురస్కరించుకొని తాంసి మండల కేంద్రంలో ఆదివారం నవధాన్యాలతో కూడిన గుడాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సామ సంతోషం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన పలువురు ఈ గుడాల వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విశ్వహిందూ పరిషత్ సమావేశం

తాంసి కేంద్రంలో ఆదివారం విశ్వ హిందూ సమితి పరిషత్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక రామేశ్వర ఆలయంలో నిర్వహించారు. గ్రామానికి చెందిన పలువురు యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా రానున్న రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాల గురించి చర్చ జరిపారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా దాతాజీ కార్తీక్, ఉపాధ్యక్షులుగా పెంటపర్తి అజయ్, ఎల్లూరి సాయి కిరణ్, కమ్మరి గోవర్ధన్, కార్యదర్శిగా గుగ్గిళ్ళ వెంకటస్వామి, సహాయ కార్యదర్శిగా కమ్మరి అఖిల్, కట్కామ్ మార్కండేయ, గుంజరి అక్షయ్, గోరక్ష సమితి అధ్యక్షునిగా తారుడు సాయి, కాటిక కిషోర్, కొట్రంగి అశోక్, బజరంగ్దళ్ అధ్యక్షునిగా డోలే దీపక్, నాగిడి రాహుల్, పెంట పర్తి స్వామి, రాజులు ఎన్నికయ్యారు. ఎన్నికైన కార్యవర్గాన్ని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణ, మంత్రి రాజు, తదితరులు పాల్గొన్నారు.

గుడిహత్నూర్ : మండలంలో విశ్వవసు నామ సంవత్సరం ఉగాది పర్వదినాన్ని ఆదివారం ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా ఆయా ఆలయాలకు వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైతులు చెనులకు ప్రత్యేక పూజలు నిర్వహించి అరకలతో తొలి దుక్కులు దున్నారు. ప్రజలు పిండి వంటలు, షడ్రుచుల ఉగాది పచ్చడితో పండగను ఘనంగా జరుపుకున్నారు. ఆలయాల్లో పంచాంగం పఠనం నిర్వహించారు.

జైనథ్ : ఉమ్మడి మండలంలోని ఆయా గ్రామాలతో పాటు మండల కేంద్రమైన జైనథ్‌లో ఆదివారం నూతన సంవత్సరం అయిన విశ్వావసు నామ ఉగాది పండుగ వేడుకలను ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులు వేకువ జామునే తమ తమ పంట పొలాల్లో దేవతలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ యేడాది ప్రారంభం అయ్యే వానాకాలంకు సంబంధించి పొలం పనులకు స్వీకారం చుట్టారు. ఈ సందర్భంగా జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి పొలం పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయాగ్రామాల ఆలయాల ఆవరణాలతో పాటు మండల కేంద్రమైన జైనథ్ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ ఆవరణలో ఈ సంవత్సరానికి సంబంధించి ఆలయ అర్చకులు దువ్వూరి దీరజ్‌కుమార్, వెంకయ్యలు పంచాంగ శ్రావణాన్ని రాశిఫలాలను ప్రజలకు రైతులకు మహిళలకు చదివి వినిపించారు. అనంతరం ఉగాది పచ్చడినిక పంపిణీ చేసిన అనంతరం ఉగాది పచ్చడ ఆరగించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

నార్నూర్ : ఏజెన్సీ గిరిజన ప్రాంత నార్నూర్, గాదిగూడ మండలంలోని గ్రామ పరిసర ప్రాంత పంట పొలం రైతులు ఉగాది వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం కుటుంబ సభ్యులు కలిసి పంట పొలానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఖరీఫ్ సీజన్ పంట వ్యవసాయాన్ని దున్నడానికి ప్రారంభిస్తారు. అనంతరం కుటుంబ సభ్యులు అందరు కలిసి భోజనం చేసి తిరిగి ఇంటికి వచ్చారు.

బోథ్ : తెలుగు నూతన సంవత్సర మొదటి రోజు అయిన ఉగాది పండుగను మండలంలో రైతులు ఘనంగా జరుపుకున్నారు. తెల్ల తెల్ల వాడుతుండగానే రైతులు స్నానం చేసి కొత్త బట్టలు ధరించి ఇంటిల్లిపాది కలిసి తమ తమ చేలకు వెళ్లి భూమిని పూజించి వ్యవసాయ పనులకు ముహూర్తం చేయడం జరిగింది. దీనితో రైతులు ఖరీఫ్ పంట పనుల ప్రారంభోత్సవాన్ని చేపడుతారు. తమ తమ చేలలో ప్రత్యేక పూజలు చేసి పనులను చేపట్టేందుకు పొలం పనులలో ఉపయోగించే గొడ్డలి కొడవలి పారా బండి ఎడ్లకు ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం తీపి వంటకాలను చేసుకొని భోజనం చేయడం జరుగుతుంది. ఉగాది పచ్చడిని పలువురు ఇండ్లలో చేపట్టారు. స్నేహితులకు, బంధువులకు ఉగాది పచ్చడిని అందించడం జరిగింది. ఏది ఏమైనా ఉగాది పండుగను భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు.

తలమడుగు : తెలుగు నూతన సంవత్సర ఉగాది పండుగను విశ్వా వసు నామ సంవత్సర పండుగను ఆదివారం అదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలో ఘనంగా నిర్వహించుకున్నారు. తెలుగు ప్రజల ముఖ్య పండుగ ఉగాది పండుగను పురస్కరించుకొని రైతు సోదరులు తమ వ్యవసాయ పనులను ప్రారంభించేందుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నాలుగు గంటలకు వ్యవసాయ పొలాలకు వెళ్లి పంట పొలాల్లోని వారి ఇష్ట దైవ లను పూజించి పంటల సమృద్ధిగా పండాలని వేడుకున్నారు సాయంత్రం పూట దేవాలయాల్లో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణంలో పాల్గొని ఈ సంవత్సరం వర్షాలు, పంటలు రాశుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో . బరంపూర్ వెంకటేశ్వర ఆలయంలో నిర్వహించిన పంచాంగ శ్రవణంలో వేద పండితులు నేరేళ్ల కళ్యాణ్ కుమార్ పంచాంగ శ్రవణాన్ని నిర్వహించారు. పంచాంగ శ్రవణం ప్రకారం ఈ సంవత్సరం వర్షాలు మందకోడిగా ఉన్నప్పటికీ ఎర్ర నేలలో ఎర్ర పంటలు సమృద్ధిగా పండుతాయన్నారు.

ఇందులో ఆలయ కమిటీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యక్షులు రాంరెడ్డి, టీఆర్ఎస్ పార్టీ జిల్లా రైతు సంఘం నాయకులకు కటిపెల్లి శ్రీనివాస్ రెడ్డి, సాగర సంగం ఉపాధ్యక్షులు పద్మాకర్ రెడ్డి, గ్రామస్తులు తిరుపతి రెడ్డి, జాలం సంతోష్, జాలం వెంకటేష్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

బెట్టింగ్ మహమ్మారి.. యువత పెడదారి!

(5వ పేజీ తరువాయి...)

టీవీలకు, లేదంటే సెల్ ఫోన్‌లకు అతుక్కుపోతున్నారు. తీరా ఆ గెలువక పోతే ఒత్తిడికి గురై మద్యం తాగుతూ వికృత చేష్టలకు పాల్పడుతున్నారు. మరి కొంతమంది అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కాగా, ఈ వ్యవహారమంతా ఆన్‌లైన్‌లో సాగు తుండడంతో విషయం బయ టకు పొక్కడం లేదు.

రేటింగ్‌తో.. బెట్టింగ్‌లు!!

మ్యాచ్‌లో పాల్గొంటున్న జట్లకు రేటింగ్స్‌ను, బలాబలాలను ఆన్‌లైన్ యాప్‌లో బుకీలు ఇస్తున్నారు. బలంగా ఉన్న జట్టుకు తక్కువ రేటింగ్, బల హీన జట్టుకు ఎక్కువ రేటింగ్‌ను ఇస్తూ యువత జీవితాలతో బుకీలు ఆట లు ఆడుతన్నారు. బెట్టింగ్‌లో కోల్పోయిన వస్తువులను వెనక్కి తీసుకురాలేక, ఇంట్లో నిజాన్ని చెప్పలేక యువత నరకయాతన అనుభవిస్తున్నారు. గతం లో కొందరు యువకులు ఆన్‌లైన్ బెట్టింగ్ పెట్టి నష్ట పోవడంతో.. అప్పుల పాలై ఆత్మహత్య చేసుకున్న ఘటనలు కూడా ఉన్నాయి..

బెట్టింగ్‌పై పోలీసుల ఫోకస్

అయితే, రాష్ట్రంలో ఆన్‌లైన్‌లో బెట్టింగ్ నిషేధం ఉంది. ఇటీవల ప్రభుత్వం అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో జిల్లా పోలీసులు ఆన్‌లైన్‌లో బెట్టింగ్ నిరోధానికి చర్యలు తీసుకుంటున్నారు. దీంతో ఈ ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌లపై పోలీసులు ఫోకస్ పెట్టారు. అంతేకాకుండా జిల్లాలో ఎక్కడైనా ఆన్‌లైన్‌లో బెట్టింగ్ పెడుతున్నట్లు సమాచారం అందిస్తే వారిపై కేసులు నమోదవుతాయని పోలీసులు అధికారులు సూచిస్తున్నారు.

అంబేద్కర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి

● ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్


అంబేద్కర్ జయంతి పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బొజ్జుపటేల్

ఉట్నూర్/ఇంద్రవెల్లి మార్చి 30(ఆంధ్రజ్యోతి): ఉట్నూర్ ఏజెన్సీలోని ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో వచ్చే నెల 14న జరిగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మబొజ్జుపటేల్ పిలుపునిచ్చారు. ఆదివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ సంఘాల నాయకులతో కలిసి జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జుపటేల్ మాట్లాడుతూ ఎందరో జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు, భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామ నవమి వేడుకలకు విరాళం

నార్నూర్, మార్చి 30(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయంలో జరుపబోయే రామ నవమి వేడుకలకు సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్ తనవంతు రూ.7051 గ్రామస్తులకు విరాళం అందజేశారు కార్యక్రమంలో నాయకులు జేపీసీ మాజీ చైర్మన్ ఉత్తమ రాథోడ్ పాల్గొన్నారు.

తైక్వాండో జిల్లా పరిశీలకుడిగా భూషణ్

నిర్మల్‌కల్చరల్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో తైక్వాండో కార్యకలాపాల పరిశీలకుడిగా అమ్ముల భూషణ్‌కు రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు అప్పగించారు. తైక్వాండో అసోసియేషన్ క్రీడాఅధికారాలు, ఇతర కార్యక్రమాలను అనుసందానం చేయనున్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

దిలావర్‌పూర్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి) : గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతిచెందాడు. ఎస్సై లోకసందీప్ తెలిపిన వివరాల ప్రకారం... దిలావర్‌పూర్ మండలం న్యూలోలం సమీపంలో కాల్వకమాన్ వద్ద 61వ జాతీయ రహదారిపై శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో నర్సాపూర్(జీ) మండలం బామ్ని(బీ) గ్రామానికి చెందిన గోడ్సే కిషన్‌రావు మృతిచెందినట్లు ప్రాథమిక ఆధారాలతో తెలుస్తోందన్నారు. కాగా మృతుడికి ఇద్దరు భార్యలు, ఇద్దరు కుమారులున్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లోకసందీప్ తెలిపారు.

ఖానాపూర్‌లో ప్రారంభమైన శ్రీరామ నవమి వేడుకలు

ఖానాపూర్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని శ్రీరాం నగర్ కాలనీలో గల అతి పురాతనమైన శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో ఆదివారం శ్రీరామ నవమి వేడుకలను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రారంభమైన శ్రీరామ నవమి వేడుకల్లో తొలి రోజు పట్టణ పురవీధుల్లో ఆంజనేయ, లక్ష్మణ సహిత సీతారాముల ఉత్సవ విగ్రహాల ఊరేగింపును అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆరంభ వేడుకలకు బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏప్రిల్ 7వ తేదీ వరకు శ్రీరామ నవమి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది.

వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు


ఎమ్మెల్యే, ఏఎంసీ చైర్మన్‌లను సన్మానిస్తున్న ఆలయ కమిటీ

ఖానాపూర్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని పద్మావతినగర్‌లో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్ ఆదివారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, సలహా స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ భూమన్నను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, మున్సిపల్ మాజీ చైర్మన్లు చిన్నం సత్యం, అంకం రాజేందర్, ఆలయ కమిటీ తదితరులున్నారు.

భైంసా గ్రామీణ ఎస్సైగా ఆర్. శంకర్ బాధ్యతలు


ఎస్సై ఆర్.శంకర్

భైంసా రూరల్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి) : భైంసా గ్రామీణ పోలీస్‌స్టేషన్‌కు ఎస్సై ఆర్.శంకర్ బదిలీపై వచ్చారు. దస్తురాబాద్ పోలీస్‌స్టేషన్ నుంచి భైంసా గ్రామీణ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చిన ఎస్సై ఆర్.శంకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సైబర్ నేరాల పట్ల అవగాహన అవసరమని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

అంతటా ఉగాది వేడుకలు


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం


జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఐకే రెడ్డి

నిర్మల్ కల్చరల్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లా బీజేపీ కార్యాలయంలో ఆదివారం విశ్వావసు నామ ఉగాది పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఆయన సమక్షంలో జిల్లాకు నూతనంగా ప్రకటించిన రితీష్ రాథోడ్ ప్రత్యేక పూజలు చేసి బాధ్యతలు స్వీకరించారు. ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, తదితర నాయకులు ఆయనను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

భైంసా: ఇక్కడి ప్రాంతంలో ఉగాది పర్వదినాన్ని రైతులు ఆదివారం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో తరలిరావడంతో పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయం, సాయిబాబా మందిరం, నర్సింహ స్వామి మందిరాలు కిటకిటలాడాయి. పట్టణ బస్టాండ్ ఎదుట సత్య సాయి సేవా సమితి, శివాజీ చౌక్‌లో హిందూ వాహిని, ప్రధాన కూడలీల్లో పలు ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ఉగాది పచ్చడి పంపిణీని చేపట్టారు. ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ బీజేపీ శ్రేణులతో కలిసి హిందూవాహిని, సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఉగాది పచ్చడి పంపిణీ చేపట్టారు.

నిర్మల్‌కల్చరల్ : మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఆదివారం ఎన్టీఆర్ మినీస్టేడియంలో నిర్వహించిన విశ్వావసు ఉగాది పర్వదిన వేడుకల్లో పాల్గొన్నారు. అక్కడ జానపద జాతర నిర్వహించారు. రేలారే రేలా ఫెమ్ రవి పాటలు, నృత్యాలు అలరిం చాయి. తెలుగు ప్రజలకు ఉగాది పండగ అత్యంత ముఖ్యమైనదని ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు.

ముథోల్ : మండల కేంద్ర మైన ముథోల్‌తో పాటు మండ లంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం ప్రజలు ఉగాది వేడు కలను ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామునే రైతులు పంట చేన్లకు వెళ్లి భూమి పూజ చేశారు. ప్రతి ఒక్కరూ ఉగాది పచ్చడి స్వీకరించారు. ఎడ్‌బిడ్ గ్రామంలో గల శివాలయంలో పూజారి బసవ రాజు, ముథోల్‌లో ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ముథోల్‌లో ప్రకాష్ శాస్త్రీ పంచాంగ శ్రవణం గావించారు.

తానూర్ : మండల కేంద్రం తానూర్‌తో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు, రైతులు ఉగాది పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ దారులు తమ పంట చేన్లో భూమి పూజ చేసి నూతన సంవత్సరానికి శ్రీకారం చుట్టారు. గ్రామస్తులు ఉగాదిని పురస్కరించుకొని షడ్రుచులతో పచ్చడి తయారు చేసి పలువురి పంచిపెట్టారు.

కుంటాల : గ్రామాలలో పంచాంగ శ్రవణం చేపట్టారు. కల్లూరు సాయిబాబా ఆలయంలో వేద పండితులు ప్రకాష్ జోషి, సాయికృష్ణల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం చేపట్టారు.

కుభీర్ : మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం ఉగాది పండుగ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని విఠలేశ్వర స్వామి ఆలయం, శివసాయం ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. అంతకుముందు ఆలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు.

రైతులు తమ చేన్లో దేవతామూర్తులకు పూజలు చేసి వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు.

నిర్మల్ కల్చరల్ : నిర్మల్ జిల్లా కేంద్రంలో విశ్వావసు ఉగాది పర్వదిన వేడుకను ప్రజలు ఆదివారం ఆనందోత్సాహాలతో జరుపుకు న్నారు. నూతన వస్త్రాలు ధరించి ఉదయం నుంచి ఆలయాలకు వెళ్లారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశా రు. స్థానిక దేవరకోట వెంక టేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు ఉగాది పచ్చడిని తీర్థంగా అందజేశారు. నిర్మల్‌లోని ఎస్టీయూ భవనంలో ఆదివారం నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనం సాహిత్యాభిమానులు, కవులను విశేషంగా అలరించింది. భారతి సాహితీ క్షేత్రం, తెలంగాణ రచయితల వేదిక, డాక్టర్ కావేరి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించింది. 50 మందికి పైగా కవులు పాల్గొని తెలుగు, ఉర్దూ భాషల్లో తమ కవితా గానాన్ని వినిపించారు.

దిలావర్‌పూర్ : మండలంలోని శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పండుగను సాంప్రదాయ బద్ధంగా ఘనంగా జరుపుకున్నారు. బసవన్నలను (ఎద్దులను) అందంగా ముస్తాబు చేసి అరక కట్టి పంట భూములకు వెళ్లారు. సూర్యోదయానికి ముందే పంట చేన్లలో భూమాతకు ప్రత్యేక పూజలు చేసి వెంట తెచ్చిన పెరుగన్నం నైవేద్యంగా సమర్పించారు. కదిలి పాపహరేశ్వర స్వామి, కాల్వ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాలకు భక్తులు భారీగా తరలివచ్చారు.

సారంగాపూర్ : మండల కేంద్రంతో పాటు కౌట్ల(బీ), స్వర్ణ, బీరవెల్లి, జాం, చించోలి గ్రామాలతో పాటు తదితర గ్రామాల్లో ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు. అడెల్లి ఆలయాల్లో మొక్కులను సతీసమేతంగా తీర్చుకున్నారు. ఆలయపూజారి శ్రీనివాస్ అమ్మవారికి హారతి ఇచ్చి తీర్థ ప్రసాదాలను అందించి, ఏడాది పాటు ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. అనంతరం రైతులు కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనాన్ని చేశారు. దీంతో పాటు కౌట్ల(బి)లో గల హనుమాన్ మందిరంలో ఉగాది పండుగను పురస్కరిం చుకొని వేద పండితులతో కొత్త పంచాంగాన్ని చదివి వినిపించారు.

ఖానాపూర్ : మండలంలో ఉగాది పర్వదిన వేడుకలను ఆదివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తెలుగు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పలువురు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు రైతులు ఉగాది పర్వదినం వేళ తెల్లవారు జామున వ్యవసాయ క్షేత్రాలలో పూజలు నిర్వహించి రానున్న ఏడాదికి గాను కొత్త పంటలను ప్రారంభించారు.

లక్ష్మణచాంద : ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్మల్‌లోని ఆర్‌కే కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో మండలంలోని మునిపెల్లి గ్రామానికి చెందిన సంగెం నవీన అనే బాలిక ఆదివారం నృత్యం చేసింది. జబర్దస్త్ ఫేమ్ కమెడియన్ సుధాకర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో చేసిన నృత్యాలు, ఇతర కార్యక్రమాలు పలువురిని అరించాయి.


ఉగాది పచ్చడిని పంపిణీ చేస్తున్న ముథోల్ ఎమ్మెల్యే

బాబాపూర్‌లో ఇఫ్తార్ విందు


ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కాంగ్రెస్ పార్టీ నాయకులు

లక్ష్మణచాంద, మార్చి 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బాబాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ముస్లిం సోదరులందరినీ ఆహ్వానించి ఈ విందు ఇచ్చినట్లు పార్టీ మండల అధ్యక్షుడు ఓడ్నాల రాజేశ్వర్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బిట్లింగ్ నారాయణ, తునికి నారాయణ, గంగాధర్ గౌడ్, ముస్లిం మత పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

కలప దుంగల పట్టివేత


అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్న టేకు దుంగలు

ఖానాపూర్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి) : సత్తెనపల్లి అడవుల్లో టేకు చెట్టును నరికి అక్రమంగా ఎడ్లబండిలో తరలిస్తున్న రెండు టేకు దుంగలను అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే ఖానాపూర్ ఎఫ్ఆర్‌వో కిరణ్‌కుమార్ తెలిపిన కథనం ప్రకారం... పాత ఎల్లాపూర్ గ్రామానికి చెందిన హనుమంతు అనే వ్యక్తి సత్తెనపల్లి అడవుల్లో ఓ టేకు చెట్టును నరికి శనివారం రాత్రి రెండు టేకుదుంగలను తరలిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందింది. ఈ మేరకు దాడులు నిర్వహించగా ఎడ్లబండి సహా టేకు దుంగలను స్వాధీనం చేసుకొని ఈ నేరానికి పాల్పడిన హనుమంతుపై కేసు నమోదు చేసినట్లు ఎఫ్ఆర్‌వో తెలిపారు.

అదనపు కలెక్టర్ సతీమణికి గ్రూప్-1లో 68వ ర్యాంక్


ర్యాంక్ సాధించిన బరీరా ఫరీద్

నిర్మల్ కల్చరల్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సతీమణి బరీరా ఫరీద్ ఆదివారం విడుదలైన గ్రూప్- 1 పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 68వ ర్యాంక్ సాధించింది. బీసీ కేటగిరీలో మొదటి ర్యాంక్ సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఆమె ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ నుండి డాక్టర్ ఆఫ్ ఫార్మసీ డిగ్రీ పూర్తి చేశారు.

'భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనండి'

నిర్మల్‌కల్చరల్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని బాగులవాడ రామాలయంలో ఏప్రిల్ 6న నిర్వహించే సీతారామ కళ్యాణ ఆహ్వాన పత్రికను ఆదివారం అర్చకులు రామానుజాచార్యులు ఆవిష్కరించారు. అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆదిలాబాద్‌లో.. గ్యాంగ్ కల్చర్!

● అసాంఘిక కార్యకలాపాలే వృత్తిగా రెచ్చిపోతున్న వైనం ● విచ్చలవిడిగా పుట్టుకొస్తున్న యువకుల గ్యాంగ్‌లు ● పలు గ్యాంగ్‌లకు రాజకీయ నేతల అండ.. ● హత్యలకు సైతం వెనుకాడని గ్యాంగ్‌లు ● తీవ్ర పరిణామాలు ఎదురయ్యే దాకా కదలని పోలీసు యంత్రాంగం ● చిన్నా భిన్నం అవుతున్న కుటుంబాలు..



గ్యాంగ్‌లో చేర లేదని ఓ యువకుడిని హత్య చేసిన ఘటనలో ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు

ఆదిలాబాద్ రూరల్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): పెద్ద పెద్ద నగరాల్లో అప్పుడప్పుడు గ్యాంగ్ కల్చర్ కనిపిస్తుంటుంది.. అయితే కొన్ని సందర్భాల్లో పోలీసులు ఉక్కుపాదం మోపడంతో పెద్ద పెద్ద గ్యాంగ్ స్టార్‌లు, గ్యాంగ్‌లు కాల గర్భంలో కలిసిపోయాయి.. చాలా వరకు అలాంటి గ్యాంగ్ కల్చర్ నగరాల్లో ఇప్పుడిప్పుడే అదృశ్యం అవుతున్నట్లు తెలుస్తున్నది.. ఈ నేపథ్యంలో ఆదిలాబాద్‌లో గ్యాంగ్ కల్చర్ అనేది పెరగడం.. భయాందోళన కలిగించే విషయం.. గ్యాంగ్‌ల్లో ఉన్న యువత జీవితాలు.. అర్ధాంతరం కావటమో, జైల్లో మగ్గటమో జరుగుతుంది.. దీంతో వారి కుటుంబాలు చిన్నా భిన్నమవుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఆదిలాబాద్‌లో పెరుగుతున్న 'గ్యాంగ్ కల్చర్'.. గురించి ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం...

పెరుగుతున్న గ్యాంగ్ కల్చర్..

ఆదిలాబాద్‌లో గ్యాంగ్ కల్చర్ పెరుగుతోంది.. ఒకప్పుడు పెద్దపెద్ద నగరాల్లో ఉండే గ్యాంగ్ కల్చర్ ఇప్పుడు.. ఆదిలాబాద్‌లో కూడా కనబడు తుంది.. కొంత మంది యువకులు కొన్ని గ్రూపులుగా ఏర్పడి పలు దందా లు, సెటిల్‌మెంట్‌లు, గొడవల్లో ముందుంటున్నారు.. ఈ గ్యాంగ్‌ల వారు ఏదో ఒక పార్టీకి నాయకుడికి జై కొ డుతూ వారి అండను పొందుతూ.. చెలరేగిపోతున్నా రు.. ఏక్కడైనా భూదాలు, సెటిల్‌మెంట్‌లు, వివాదాలు జరిగితే వీరే ముందుంటున్నారు.. జిల్లా పోలీస్ యం త్రాంగం చూసి చూడనట్లు వదిలేస్తున్నారు.. నేరం జరిగినప్పుడే పోలీసులు అరెస్ట్‌లు చేయడం తప్ప ముందస్తూ చర్యలేవి తీసుకోవడం లేదు.. యువకులు గ్యాంగ్‌ల పేరిట సోషల్ మీడియాలు కూడా ఏర్పాటు చేసుకున్నారు.. సోషల్ మీడియాలో కత్తులతో హల్ చల్ చేస్తు వీడియోలు పెడుతున్నారు.. అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తూ పోస్టులు పెడుతూ పలువురి యువకులను ఆకర్షిస్తున్నారు.. అసాంఘిక కార్యకలా పాలే లక్ష్యంగా పెట్టుకొని జల్సాలకు పాల్పడుతున్నారు..

గ్యాంగ్‌లను ప్రోత్సహిస్తున్న పొలిటీషియన్స్..

కొంత మంది యువకులు ఏర్పాటు చేసుకున్న గ్యాంగ్‌లను కొంత మంది పొలిటిషన్ ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో వారి బలం పెంచుకోవడానికి ప్రచారానికి కార్యకర్తల్లా వాడుకుంటున్నారు.. అదేవిధంగా ఎక్కడైనా సెటిల్‌మెంట్‌లో దందాలో ఉన్న వీరిని ఉపయోగించు కుంటున్నారు.. ఈ గ్యాంగ్‌లోని యువకులకు మందు విందు ఇస్తే చాలు అన్నట్లుగా వ్యవహరిసున్నారు.. దీంతో ఈ గ్యాంగ్‌లోని యువకులు ఏ పని చేయడానికి అయినా భయపడకుండా ముందుంటున్నారు..

హత్యలకు వెనుకాడని గ్యాంగ్‌లు..



ఇటీవల గ్యాంగ్‌లో చేరక పోవడంతో హత్యకు గురైన యువకుడు..

గ్యాంగ్‌లోని యువకులు హత్యలకు కూడా వెనకాడడం లేదు.. వీరు ఏదైనా గొడవల్లో ముందుంటూ.. వారిపై దాడి చేయడం, బెదిరించడం వీరికి సదా మామూలుగా మారింది.. కొంత మంది పెద్దలకు ఏదైనా సెటిల్‌మెంట్ పనులు ఉంటే ఈ గ్యాంగ్‌లను ఆశ్రయిస్తున్నారు.. వీరితో ఎదుటి వారిని బెదిరించి పనులు చేయించుకుం టున్నారు.. అందుకు వీరికి కొంత డబ్బును అందజేస్తున్నారు. దీంతో గ్యాంగ్‌లోని యువకులు జల్సాలకు పాల్పడుతూ ఇదే పనిగా పె ట్టుకుని దీనినే వృత్తిగా ఎంచుకుంటున్నారు..

పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న గ్యాంగ్‌లు..

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పుట్ట గొడుగుల్లా గ్యాంగ్‌లు ఏర్పాటు అవు తున్నాయి.. 2, 3 ఏళ్లలో ఈ గ్యాంగ్ కల్చర్ ఆదిలాబాద్‌లో ఎక్కువగా పట్టుకుంది.. ఇవి ప్రధానంగా.. ఆదిలాబాద్ పట్టణంలోని స్లమ్ ఏరియాలోనే ఎక్కువగా యువకుల గ్యాంగ్‌లను ఏర్పాటు చేసుకోవడం కనిపిస్తున్నాయి. పట్టణంలోని పలు కాలనీల్లో యువకులు.. చదువులు మానేసి ఇలాంటి గ్యాంగ్‌ల్లో చేరుతూ జల్సాలకు అలవాటు పడతున్నారు.. డబ్బులు ఇస్తే మందు విందు ఏర్పాటు చేస్తే ఏ పని చేయడానికి అయినా వెనుకాడడం లేదు.. ఇలా ఏర్పాటు చేసుకున్న గ్యాంగ్ లోని యువకులు ఏదైనా పార్టీకి అండగా ఉంటూ.. ఆ నాయకులకు శుభాకాంక్షలు తెలుపుతూ వారి ఫొటోలతో పట్టణంలో పెద్దపెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకొని తమ బలాన్ని చూపించుకుంటూ.. వారి మన్ననలు పొందుతున్నారు.





గ్యాంగ్‌లు దాడులకు సంబంధించిన ఆన్‌లైన్ ఫొటో

పోలీసుల పర్యవేక్షణ కరువు..

ఆదిలాబాద్‌లో పలువురు యువకులు గ్యాంగ్ ఏర్పాటు చేసుకొని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నా.. పోలీసులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారు.. కొంత మంది యువకులు గ్యాంగ్‌ల పేరిట సోషల్ మీడియాలను కూడా ఏర్పాటు చేసుకొని మెయింటెన్ చేస్తున్నారు.. సోషల్ మీడియాలో ఇష్టారీతిన కత్తులతో బెదిరించే వీడియోలు చేస్తున్నారు. అదే విధంగా అసాంఘిక కార్యకలాపాలను యువతకు ప్రోత్సహించే విధంగా వీడియోలను పోస్ట్ చేస్తున్నారు. అయినా కూడా పోలీసులు పట్టించు కోవడం లేదు.. నేరాలు జరిగినప్పుడు మాత్రమే పోలీసులు అటువైపు దృష్టి సారించి చర్యలు తీసుకుంటున్నారు.. ఇటువంటి గ్యాంగ్‌ల పైన పోలీసులు నిఘా ఉంచి ముందస్తు చర్యలు తీసుకుంటే.. ఎటువంటి నేరాలు జరగకుండా ముందుగానే కాపాడే అవకాశాలు ఉంటాయని పలు వురు అంటున్నారు. పోలీసులు ఈ గ్యాంగ్ కల్చర్‌పై మామూలుగా తీసు కుంటే.. ముందు ముందు ఆదిలాబాద్.. బీహార్ తరహా గన్ కల్చర్ గ్యాంగ్ లుగా ఏర్పడి అశాంతి సృష్టించిన ఆశ్చర్య పోయే అవసరం లేదు..

ఇటీవలే జరిగిన పలు ఘటనలు..

● గతేడాది ఆదిలాబాద్ పట్టణంలోని ఒక కాలనీలో రెండు గ్యాంగ్‌ల మధ్య గొడవలు జరగగా అవి పోలీస్ స్టేషన్ వరకు చేరింది.. ఒక గ్యాంగ్‌కు చెందిన యువకులు మరో గ్యాంగ్‌కు చెందిన వారిపై దాడులు చేసుకోవడం.. దీంతో తీవ్ర గాయాలైన వారు ఆసుపత్రిలో చేరడం.. ఇవి పోలీస్ స్టేషన్ వరకు చేరి.. ఆ యువకులపై కేసులు కూడా నమోదు అయ్యాయి..

● ఈ యేడాది ఫిబ్రవరిలో ఇందిరా నగర్‌లో తమ గ్యాంగ్‌లో చేర లేదని క్రాంతి నగర్‌కు చెందిన.. కొమ్మవార్ రవిజతే అనే యువకుడిని కత్తితో పొడిచి ఓ గ్యాంగ్‌కు చెందిన యువకులు హత్య చేసిన ఘటన కలకలం రేపింది.. కాగా మృతుడి భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు ● నిందితులను అరెస్ట్ చేయడంతో.. ముగ్గురు యువకులు కటకటాల పాలయ్యారు.

● తాజాగా ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారుగూడకు చెందిన ఓ యువకుడిని 9 మంది కలిసి ఓ గ్యాంగ్‌గా ఏర్పడి అతడిని కిడ్నాప్ చేసి.. గదిలో బంధించి.. నగ్నంగా చేసి.. చిత్రహింసలు పెడుతూ దాడి చేశారు. అంతే కాకుండా దీన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసి పైశాచిక ఆనందం పొందారు. కాగా ఈ కేసులో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు 9 మందిపై కేసులు నమోదు చేసి, ఆరుగురిని అరెస్ట్ చేశారు.. మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. ఇలా పలు ఘటనలు బయట పడుతున్నాయి. దీంతో 2, 3 ఏళ్లలో గ్రూపులు, గ్యాంగ్‌ల పేరిట పలు వివాదాలు గొడవలు జరిగి పోలీస్ స్టేషన్‌ల వరకు చేరిన ఘటనలు ఎన్నో ఉన్నాయి.

చిన్నాభిన్నం అవుతున్న కుటుంబాలు..

కొంత మంది యువకులు చదువులు మధ్యలోనే ఆపేసి మద్యానికి, డ్రగ్స్‌కు అలవాటు పడి జల్సాలు కలవాటు పడి గ్రూపులుగా ఏర్పడతున్నారు.. వీరు మందు విందు అందిస్తే ఏదైనా పని చేయడానికి సిద్ధమవుతున్నారు. వారి కుటుంబ సభ్యులను తల్లిదండ్రులను మర్చిపోతున్నారు.. ఈ క్రమంలో ఈ గ్యాంగ్‌లోని యువకులు ఏదైనా నేరంలో ఇరుక్కుని కేసులు నమోదు కాగా జైలు పాలు అవడంతో వారి కుటుంబీకులు తల్లడిల్లిపోతున్నారు. ఇలా కొంత మంది యువకులు హత్యలకు కూడా గురవడంతో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.. దీంతో యువకుల తల్లిదండ్రులు కన్న కలలు ఆవిరైపోతున్నయి. వారికి శోకం మిగులుతుంది.

గ్యాంగ్‌లు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం..

● డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి



ఆదిలాబాద్‌లో యువకులు గ్రూపులు, గ్యాంగ్‌లు అంటూ మెయిన్ టెన్ చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.. సోషల్ మీడియాలో గాని బహిరంగ ప్రదేశాల్లో గాని కత్తులు చూపిస్తూ అసాంఘిక కార్య కలాపాలకు ప్రోత్సహిస్తే వారిపై కేసులు నమోదు చేస్తాం.. అదేవిధంగా చట్టాన్ని ఎవరు చేతిలోకి తీసుకోవద్దు. రౌడీయిజం చేయొద్దు. రాత్రి వేళల్లో యువకులు ఎక్కడ గూమి కూడా వద్దు.. ఎక్కడైనా బెదిరింపులకు సెటిల్‌మెంట్‌లో దందాల్లో పాల్గొన్న వారిపై రౌడీ సీట్లు ఓపెన్ కేసు నమోదు చేస్తాం.. గ్యాంగ్‌లను అరికట్టేందుకు పోలీసు వ్యవస్థ ముందుంటుంది.. వారి కట్టడికి చర్యలు తీసుకుంటున్నాం..



భూమాత ఆలయం వద్ద పూజలు చేస్తున్న రైతులు

ఆకర్షిస్తున్న తేజాపూర్‌లోని ఉగాది వేడుకలు

నేరడిగొండ, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలు చాలా ఘనంగా జరుగుతున్నాయి. ప్రతీ ఇంట్లో భక్ష్యాలు, పోలెలు, ఉగాది పచ్చడి ఇతర పిండి వంటలతో సందడి నెలకొంటుంది. కానీ ఆ ఊరు మాత్రం అందరూ ఒకే కుటుంబం.. అందరం చుట్టాలమే. కులమూ, మతమూ అంటూ లేదు. అందరం కలిసి సామూహికంగా పండుగ జరుపుకుంటేనే ఆనందం అని వైవిధ్యంగా పండుగ జరుపుకుంటున్నారు. ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం తేజాపూర్‌లో ఉగాది వేడుకలు ఇప్పుడు దేశాన్నే ఆకర్శిస్తున్నాయి. ఆ గ్రామం ఆదర్శంగా నిలుస్తూ అందరి నోటా మెదులుతోంది. గ్రామస్థులందరూ ఒకే చోట చెలకల్లో, పొలాల్లో చేరి పండుగ జరుపుకున్నారు. ముందుగా రైతులు భూ మాతకు పూజలు నిర్వహించి పండుగ ప్రారంభించారు. ఆ తర్వాత భక్తి శ్రద్ధలతో వండిన నైవేద్యాన్ని భూమికి సమర్పించారు. పూజల తర్వాత సాగు పను లు ప్రారంభించారు. రైతులు ఉగాది రోజు వ్యవసాయ పనులు చేస్తే ఈ ఏడాది పంటలు బాగా పండుతాయని వారి నమ్మకం.



సామూహిక భోజనాలు చేస్తున్న రైతులు



షాప్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

స్వయం ఉపాధి యూనిట్‌ను ప్రారంభించడం అభినందనీయం

● బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): స్వయం ఉపాధి యూనిట్ ప్రారంభించడం అభినందనీయమని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వియస్ ఫ్యాషన్స్ షాపు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేను షాపు యజమాని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆడే గజేందర్, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ జడ్పీటీసీ జహీర్, మాజీ ఉపసర్పంచ్ దేవేందర్ రెడ్డి, ఏఎంసీ వైస్ ఛైర్మన్ ఆడే వసంత్ రావు, వీడీసీ ఛైర్మన్ రవీందర్‌రెడ్డి, నాయకులు పండరీ, రాథోడ్ సురేందర్, లింబాజి, అంబాజితో పాటు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపిన పొచ్చెర గ్రామస్థులు

బోథ్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పొచ్చెర గ్రామానికి చెందిన యువకులు ఎమ్మెల్యే అభిమానులు ఆదివారం ఎమ్మెల్యేను కలిసి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తమ ఇంటికి వచ్చిన గ్రామస్తులను అభినందించారు. కొత్త సంవత్సరంలో కష్టపడి పంటలు పండించుకొని కుటుంబం సంక్షేమంగా ఉండాలని పేర్కొన్నారు.



నాడు..గత సంవత్సరం ఎందాలో పశువుల దాహార్తి తీరుస్తున్న నీటితొట్టె

ఆంధ్రజ్యోతి పరిశీలన

నాడు.. నేడు

ఉట్నూర్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి):ప్రతియేటా వేసవి కాలంలో పశువులకు తాగునీరు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో పశువుల కోసం నీటి తొట్టెలు నిర్మించారు. గత ఏడాది ఉట్నూర్ మండలంలోని ఎందా గ్రామంలో నిర్మించిన నీటి తొట్టె ద్వారా పశువులు నీటి అవసరాలు తీర్చుకున్నాయి. ఈ సంవత్సరం అదే నీటి తొట్టెలో చెత్త వేయడంతో పశువులకు నీరువేసవిలో అందు బాటులో లేకుండా పోయింది. మాటలు రాని మూగ జీవాల కోసం నిర్మించిన నీటి తొట్టిలో వేసిన చెత్తను తొలగించి మూగ జీవాల కోసం మండుతున్న ఎండల్లో తిరుగుతున్న పశువులకు నీళ్లు అందుబాటులో ఉంచేలా పంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని పరిశీలకులు అంటున్నారు.



నేడు.. ఎందాలోని పశువుల తొట్టెలో చెత్తవేసిన దృశ్యం



శిల్పారామం ఎగ్జిబిషన్‌కు ఆదిలాబాద్ రంజన్‌లు

హైదరాబాద్ శిల్పారామం ఎగ్జిబిషన్‌కు ఆదిలాబాద్ రంజన్లను తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఏప్రిల్ 1 నుంచి 15 రోజుల పాటు ఎగ్జిబిషన్‌లో ఆదిలాబాద్ రంజన్లు, ఇతర మట్టి పాత్రలను అందుబాటులో ఉంచనున్నారు. జిల్లా నుంచి 500 రంజన్‌లను తరించేందుకు బీసీ వెల్ఫేర్ అధికారులు కసరత్తు చేస్తున్నారు. చేతివృత్తులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి రాజలింగం పేర్కొన్నారు. ● (ఆదిలాబాద్, ఆంధ్రజ్యోతి)



రంజన్లను తయారు చేస్తున్న దృశ్యం

ఫొటో న్యూస్







పురస్కారం అందుకుంటున్న దృశ్యం

ఉగాది పురస్కారం అందుకున్న గాయకురాలు

నిర్మల్ చైన్‌గేట్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి) : వెన్నెల డ్యాన్స్ అకాడమీ నిర్మల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది ఉత్సవాల్లో రాష్ట్రస్థాయి కళా రత్న పురస్కారం 2025ని మండలంలోని జామ్ గ్రామానికి చెందిన సగ్గం శ్రీష్మ అందుకున్నారు. మంచి గాయకురాలిగా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకుంటున్నారు. హైదరాబాద్ వీబీఐటీ కళాశాలలో బీటెక్ సైబర్ సెక్యూరిటీ కోర్సులో ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. తల్లిదండ్రులు కనబరుస్తున్న ప్రత్యేక ప్రోత్సాహంతో ఆమె మంచి గాయకురాలిగా పేరు తెచ్చుకుంటున్నారు. ఈ అవార్డు రావడంపై వారి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెన్నెల డ్యాన్స్ అకాడమీ వ్యవస్థాపకులు ధనరాజ్, రేలాలే రేలా సూపర్ సింగర్ జాతీయ గాయకుడు రవి, గాయకులు దత్తు, పోప్ సింగర్ నాగలక్ష్మి, దిలీప్, నటి స్నేహ శర్మ, ప్రముఖ గాయని గాయకులు పాల్గొన్నారు.





● డ్రంక్ అండ్ డ్రైవ్ పరికరాలను పోలీసులకు అందజేస్తున్న జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల



● ప్రింటర్‌తో పాటు కొత్త బ్రీత్ ఎనలైజర్ కోసం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

● పోలీసులకు సరఫరా చేసిన కొత్త మిషన్లు

- రెంటర్‌తో కూడిన బ్రీత్ అనలైజర్‌తో పరీక్షలు
- డ్రంకెన్ డ్రైవ్‌పై స్పెషల్ ఫోకస్
- రోడ్డు ప్రమాదాల నివారణకు యాక్షన్ ప్లాన్
- జిల్లాలో 24 బ్లాక్ స్పాట్‌ల గుర్తింపు
- పలు పోలీసు స్టేషన్‌లకు ఆధునిక టెక్నాలజీ పరికరాల పంపిణీ

ట్రాఫిక్‌కు.. కొత్త టెక్నాలజీ!

నిర్మల్, మార్చి 30(ఆంధ్రజ్యోతి): జిల్లాలో గత కొంతకాలం నుంచి పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకే కాకుండా.. ఇక్కడి మూడు హైవేలపై రోడ్డు ప్రమాదాలను అరికట్టేందు కోసం పోలీసు శాఖ ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. అయితే ట్రాఫిక్ కంట్రోల్‌తో పాటు రోడ్డు ప్రమాదాల నిరోధానికి కొత్త టెక్నాలజీని ఉపయోగించుకోబోతున్నారు. దీనికి అనుగుణంగా తయారు చేసిన పరికరాలు జిల్లాకు చేరుకున్నాయి. ఎస్పీ జానకి షర్మిల ఇటీవలే ఈ ఆధునిక టెక్నాలజీతో కూడిన పరికరాల ను జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌లకు పంపిణీ చేశారు. నిర్మల్ జిల్లా కేంద్రంతో పాటు భైంసా, ఖానాపూర్ పట్టణాల్లో వాహనాల సంఖ్య విపరీతంగా పెరిగిపోవడం, రోడ్ల విస్తరణ ఆశించిన రీతిలో జరగకపోతుండడంతో పాటు ఇరువైపులా ఫుట్‌పాత్‌ల ఆక్రమణలతో ట్రాఫిక్ సమస్య తీవ్ర రూపం దాల్చింది. ప్రస్తుతం పోలీసులకు ట్రాఫిక్ సమస్య సవాలుగా మారింది. ఇప్పటికే పలు ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ కంట్రోల్ సిస్టంను ఏర్పాటు చేసి సీసీ కెమెరాలతో నిఘా సారిస్తున్నారు. అయినప్పటికీ సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. దీనికి తోడుగా మద్యం సేవిస్తూ వాహనాలు నడిపే వారి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. దీని కారణంగా రోడ్డు ప్రమాదాలు సైతం ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఇటు ట్రాఫిక్ కంట్రోల్‌కు అటు రోడ్డు ప్రమాదాల నివారణకు కార్యచరణ రూపొందించి ఆధునిక పరికరాలను రప్పించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణ కోసం కూడా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. దీనికి అనుగుణంగా జిల్లాలో మొత్తం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించారు. ఇలా 24 బ్లాక్ స్పాట్‌లను నిర్ధారించి ఆ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోనున్నారు.

ట్రాఫిక్ సమస్యపైనే ఫోకస్

కాగా, పోలీసు అధికారులు ట్రాఫిక్ సమస్యను సవాలుగా తీసుకొని కొత్త పరికరాలతో ఇక చర్యలు చేపట్టబోతున్నారు. పలు ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ కంట్రోల్ సిస్టంలను ఏర్పాటు చేయడం, పోలీస్ స్టేషన్‌కు అనుసంధానమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి 24గంటల పాటు నిఘాను కొనసాగించడం లాంటి చర్యలు చేపట్టబోతున్నారు. అంతేకాకుండా రిమోట్ కంట్రోల్ సిస్టంతో కూడిన పలు పరికరాలను ట్రాఫిక్ కంట్రోల్ సిస్టం కోసం ఉపయోగించబోన్నుట్లు అధికారులు వెల్లడించారు. ముఖ్యం గా డ్రంకన్ డ్రైవ్‌లను ఇక నిరాటకంగా చేపట్టాలని నిర్ణయించారు. దీని కోసం గానూ కొత్త టెక్నాలజీతో కూడిన బ్రీత్ అనలైజర్‌లను ఉపయోగించబోతున్నారు. ట్రాఫిక్ నియంత్ర ణ కోసం పోలీసులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నా రు.

పోలీస్ స్టేషన్ కోసం ప్రతిపాదనలు

జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా ఇక్కడి అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. నిర్మల్, భైంసాల్లో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లతో పాటు మహిళా పోలీస్ స్టేషన్‌లను కూడా ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనలకు అనుగుణంగా ట్రాఫిక్ మహిళా పోలీస్ స్టేషన్‌లను ఏర్పాటు చేసే అవకాశాలున్నాయని అంటున్నారు. అదేవిధంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లు ఏర్పాటైతే ఇందులో పని చేసే సిబ్బంది ట్రాఫిక్ కంట్రోల్ కోసం పూర్తి సమయం కేటాయించాల్సి ఉంటుంది. అలాగే క్లిష్ట సమయంలో ట్రాఫిక్ సమస్యను ఎలా పరిష్కారించాలోననే అంశంపై కూడా ఇక్కడి సిబ్బందికి శిక్షణలు ఇవ్వనున్నారు. దీని కారణంగా ట్రాఫిక్ సమస్య ఎప్పటికప్పుడు పరిష్కారానికి నోచుకునే అవకాశం ఉంటుంది.

నేషనల్ హైవేలపై బ్లాక్ స్పాట్‌ల గుర్తింపు

జిల్లాలోని మూడు నేషనల్ హైవేలపై మొత్తం 24 బ్లాక్ స్పాట్‌లను గుర్తించారు. గుర్తించిన ఈ 24 బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో ప్రతిరోజూ రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడం సహజం. అయితే పోలీసులు ఈ బ్లాక్ స్పాట్‌ల వద్ద రోడ్డు ప్రమాదాలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టబోతున్నారు. 44వ నెంబర్ నేషనల్ హైవే రోడ్డుపై రెండు, 161 నేషనల్ హైవే రోడ్డుపై 3, ఎన్‌హెచ్ 61పై 14 బ్లాక్ స్పాట్‌లను ఏర్పాటు చేయాలని నిర్ధారించారు. అలాగే స్టేట్ హైవేపై 1, మరికొన్ని రోడ్లపైనా 4 బ్లాక్ స్పాట్‌లను గుర్తించి ఇక్కడ హెచ్చరికలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయడం అలాగే ప్రజలను అప్రమత్తం చేయడం, వాహన చోదకులకు అవగాహన కల్పించడం లాంటి కార్యక్రమాలను చేపట్టనున్నారు.

నేడు ఈద్-ఉల్-ఫితర్

● ముస్తాబైన ప్రార్థన స్థలాలు, ఈద్గాలు

● భద్రతా చర్యలను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ జానకీషర్మిల



భైంసాలో ప్రత్యేకప్రార్థనల కోసం ముస్తాబైన ఈద్గా

భైంసా, మార్చి 30 (ఆంధ్రజ్యోతి) : ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఈద్-ఉల్-ఫీతర్ పర్వదిన వేడుకల కోసం జిల్లాలోని ప్రార్థనాస్థలాలన్నీ సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. సోమవారం ప్రత్యేక ప్రార్థనల కోసం ఆయా ప్రాంతాల్లోని ప్రార్థనస్థలాల వద్ద ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లాలోని ప్రార్థన మందిరాలు, ఈద్గాలకు వెళ్లే రోడ్డు మార్గాల్లో భారీసైజ్‌లతో స్వాగత తోరణాలు, పర్వదిన శుభాకాంక్షలు తెలిపే ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈద్-ఉల్-ఫీతర్ పర్వదినాన్ని పురస్కరించుకొని పలు మసీదుల వద్ద ప్రధానంగా గడ్డెన్నవాగు ప్రాజెక్టు సమీపంలోని ఈద్గా మైదానం వద్ద సామూహిక ప్రార్థనలను నిర్వహిస్తామని భైంసా పట్టణ మతపెద్దలు పేర్కొన్నారు. పర్వదినాన్ని శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో ఆనందోత్సహాల మధ్య జరుపుకోవాలని వారు పిలుపునిచ్చారు.

కొనుగోళ్లతో సందడి: పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకునేందుకు గాను ముస్లింలు జరిపిన వివిధ కొనుగోళ్ళతో ఆదివారం మార్కెట్ కొత్తశోభను సంతరించుకుంది. మార్కెట్ పరిధిలోని ప్రధాన ప్రాంతాలన్నీ కొనుగోలుదారులతో సందడిగా కనిపించాయి. ప్రధానంగా సేమియా విక్రయకేంద్రాలు, బట్టల దుకాణాలు, జనరల్‌స్టోర్స్ మహిళల కొనుగోళ్లతో కళకళలాడాయి. రోడ్లపై వెలిసిన సెమియా కేంద్రాల వద్దకు అధిక సంఖ్యలో తరలివచ్చి కొనుగోళ్లు చేపట్టారు.

ఏర్పాట్లు పూర్తి ...

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే ప్రత్యేక ప్రార్థనల కోసం భైంసా గడ్డెన్నవాగు సమీపంలోని ఈద్గా వద్ద ఏరాట్లన్నీ పూర్తయినట్లుగా మున్సిపల్ అధికార వర్గాలు వెల్లడించాయి. ప్రత్యేక ప్రార్థనలకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేపట్టామన్నారు. పట్టణం నుంచి ఈద్గా వరకు గల రోడ్డుమార్గాన్ని పూర్తిస్థాయిలో మెరుగుపరచామన్నారు. నీటివసతి సైతం కల్పించామన్నారు.

భారీ బందోబస్తు ...

ఈద్ - ఉల్ - ఫీతర్ ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా పోలీసు శాఖ జిల్లాలోని ప్రార్థన స్థలాలు, ఈద్గాల వద్ద భారీ బందోబస్తు చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ డా.జానకీషర్మిల నేతృత్వంలో ఆయా ప్రాంతాల్లోని పోలీసు అధికారులు భద్రతా చర్యలు చేపట్టారు. ఆదివారం సాయంత్రం జిల్లా ఎస్పీ డా.జానకీ షర్మిల భైంసాలో పర్యటించి ప్రత్యేకప్రార్థనలు నిర్వహించే ఈద్గా వద్ద ఏర్పాట్లు, బందోబస్తు వ్యవస్థను పరిశీలించింది. భైంసా మున్సిపల్ మాజీచైర్మన్ జాబీర్ అహ్మద్, ఎంఐఎం పట్టణ కమిటీ అధ్యక్షుడు ఫయాజుల్లా ఖాన్‌లతో మాట్లాడి ఏర్పాట్ల విషయం చర్చించారు. ఆదివారం సాయంత్రం నుంచే పోలీసు శాఖ ఈద్గా వద్ద భద్రతా ఏర్పాట్లను చేపట్టారు.



భైంసాలో ఈద్గా వద్ద బందోబస్తు పర్యవేక్షిస్తున్న ఎస్పీ జానకీ షర్మిల

ప్రధాని మన్‌కి బాత్ వీక్షించిన ఎమ్మెల్యే ఏలేటి



మన్‌కిబాత్ వీక్షిస్తున్న మహేశ్వర్ రెడ్డి

నిర్మల్‌కల్చరల్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి) : ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన మన్‌కి బాత్ కార్యక్రమాన్ని ఆదివారం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తన నివాసంలో వీక్షించారు. నాయకులు రావుల రాంనాథ్, ఆకుల కార్తీక్, సుంకరి సాయి, అచ్యుత్ రావు, జమాల్, వెంకట్ రెడ్డి, రంజిత్ పాల్గొన్నారు.

స్టేట్ సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో 6వ ర్యాంక్ సాధించిన విద్యార్థి



అద్విత్

దిలావర్‌పూర్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి) : స్టేట్‌సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో దిలావర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన పసుల అద్విత్ రాష్ట్రస్థాయిలో 6వ ర్యాంక్ సాధించాడు. పసుల లావణ్య - పవన్ దంపతులు వ్యవసాయం చేస్తూ కొడుకు అద్విత్‌ను స్థానికంగా ఓ ప్రైవేట్ పాఠశాలలో చదివిస్తున్నారు. రాష్ట్రస్థాయిలో ర్యాంక్ సాధించిన పసుల అద్విత్‌ను గ్రామస్థులు అభినందించారు.

మాజీ ఎంపీ స్మారకార్థం చలి వేంద్రం ఏర్పాటు

● బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్

ఖానాపూర్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి) : ఆదిలాబాద్ మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ స్మారకార్థం ఖానాపూర్‌లో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ తెలిపారు. ఆదివారం ఖానాపూర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. రమేష్ రాథోడ్ జీవించి ఉన్న రోజుల్లో పదవి ఉన్నా లేకున్నా నిరంతర ప్రజల కోసం తపించారని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆకుల శ్రీనివాస్, మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్, పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ కుమార్, సీనియర్ నాయకులు తదితరులున్నారు.

లంబాడా భాషపై నిర్ణయం చారిత్రాత్మకం

● ఖానాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యం



సీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ఖానాపూర్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి) : గోరు బోలి (లంబాడా) భాషను భారత రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్‌లో చేర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపడం చారిత్రాత్మక నిర్ణయమని ఖానాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ చిన్నం సత్యం కొనియాడారు. ఆదివారం తెలంగాణ తల్లి చౌరస్తాలో బంజారాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ జాతీయ ఉపాధ్యక్షులు కొప్పుల రాజు, ట్రై కార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్, స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌ల ఫోటోలతో కూడిన ఫ్లెక్సీకి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడార్ల గంగ నర్సయ్య తదితరులున్నారు.

రేషన్‌షాపులకు తరలుతున్న సన్న బియ్యం

భైంసా, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పర్వదిన కానుకగా తెల్లరేషన్‌కార్డుదారులకు సన్న బియ్యం అందచేతకు రంగం సిద్ధమవుతోంది. జిల్లాలోని మండల్ లెవల్ స్టాకిస్టు కేంద్రాలకు సన్న బియ్యం బస్తాల సరఫరా జోరుగా కొనసాగుతోంది. ఇదే క్రమంలో ఎంఎల్‌ఎస్ కేంద్రాల నుంచి రేషన్ షాపులకు సన్న బియ్యం తరలింపు వేగవంతంగా జరుగుతోంది. మంగళవారం నుంచి జిల్లాలోని రేషన్ షాపుల ద్వారా తెల్ల కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టేందుకు గాను పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ శాఖాధికారులు ప్రణాళికబద్ధమైన చర్యలు చేపట్టారు.



రేషన్‌షాపులకు తరలిస్తున్న సన్నబియ్యం

● **జిల్లాలో 412 రేషన్ దుకాణాలు**

జిల్లా పరిధిలోని 19 మండలాలు, మూడు మున్సిపల్ కేంద్రాలలో మొత్తం 412 రేషన్ దుకాణాలు, 2,08,606 తెల్ల రేషన్‌కార్డులున్నాయి. వీటిలో యూనిట్లు 6,30,242 ఉండగా ప్రతి నెల మొత్తం 3,99,574 మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా అవుతోంది. ప్రభుత్వం ఉగాది నుంచి తెల్లరేషన్‌కార్డుదారులకు సన్న బియ్యం అందించేందుకు గాను నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే వివిధ ప్రాంతాల నుంచి జిల్లాలోని మండల లెవల్ స్టాకిస్టు కేంద్రాలకు సన్న బియ్యం సరఫరా అవుతుండగా అక్కడి నుంచి సంబంధిత రేషన్‌షాపులకు వాటి తరలింపు జరుగుతోంది. భైంసా పట్టణ పరిధిలోని మండల లెవల్ స్టాకిస్టు కేంద్రం నుంచి రెండు రోజులుగా భైంసా, కుబీర్, కుంటాల, లోకేశ్వరం, నర్సాపూర్(జీ) మండలాల పరిధిలోని 114 రేషన్‌షాపులకు సన్నబియ్యం సరఫరా కొనసాగుతోంది.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

భైంసా, మార్చి 30 (ఆంధ్రజ్యోతి) : వేసవిలో ప్రజల దాహర్తిని తీర్చేందుకు గాను చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణ బస్టాండ్ ఎదుట ఏరియా ఆసుపత్రి షాపింగ్ కాంప్లెక్స్‌లో మహాలక్ష్మీ మందిర్ ప్రాంతంలోని వీర్ హనుమాన్ మందిర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సమాజసేవ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతాయుత భాగస్వామ్యాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. వీర్ హన్మాన్ మందిర్ నిర్వాహక కమిటీ శ్రేణులు ప్రజల్లో భక్తిభావాలు పెంపొందింపచేసేందుకు ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణతో పాటు సమాజ సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయమన్నారు. ఇందులో బీఆర్‌ఎస్ ముథోల్‌నియోజకవర్గ సమన్వయ కమిటీ ప్రతినిధి విలాస్ గాదేవార్, మనోరమ చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ డా.నగేష్, బీజేపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఎనుపోతుల మల్లేశ్వర్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గౌతం పింగ్లే, రావుల పోశెట్టి పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ముథోల్ ఎమ్మెల్యే

ఓలాలో అగ్నిప్రమాదం

● రూ.40 లక్షల వరకు ఆస్తినష్టం


● పండగ పూట విషాదం

కుంటాల, మార్చి, 30, (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఓలా గ్రామంలో పండగపూట విషాదం నెలకొంది. శనివారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన వేల్పూర్ రాజశేఖర్, వేల్పూర్ రంజిత్, వేల్పూర్ రాకేష్‌లకు చెందిన వేర్వేరు షెడ్లు కాలిబూడిదయ్యాయి. ఇందుకు సంబంధించి వివరాల ఇలా ఉన్నాయి. వీరు ముగ్గురు గత కొద్ది రోజుల క్రితం జీవనోపాధి కోసం ఫర్నిచర్ దుకాణం ఏర్పాటు చేసుకొని అనుమతి పొందిన టేకు దుంగలతో గృహ అవసరాలకు సంబంధించిన తలుపులు, దర్వాజలు, పెండ్లి సామగ్రి వివిధ రకాల డిజైన్లను తయారు చేసుకునేందుకు యంత్ర పరికరాలతో నూతన షెడ్లను ఏర్పాటు చేసుకున్నారు. శనివారం గ్రామానికి చెందిన వ్యవసాయ పనిముట్ల పనులు పూర్తిచేసి ఇంటికి వెళ్లిపోయారు. అర్ధరాత్రి షెడ్ల నుంచి మంటలు చెలరేగడంతో పక్కనే నిద్రిస్తున్న మహారాష్ట్ర వాసులు మేల్కొని గ్రామస్తులకు సమాచారం అందించారు. గ్రామంలోని మరికొందరికి సెల్ ఫోన్ ద్వారా సమాచారం తెలపడంతో అందరూ అక్కడికి చేరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. మంటలు అదుపులోకి రాకపోవడంతో భైంసా అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి అతికష్టం మీద మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో ముగ్గురికి సంబంధించి దాదాపు రూ.40 లక్షల వరకు ఆస్తినష్టం జరిగిందని బాధితులు పేర్కొంటున్నారు. చిన్నా,పెద్ద యంత్రాలతో పాటు కలపదుంగలు, సామగ్రి, షెడ్డు వస్తువులన్నీ కాలిబూడిదయ్యాయి. మంటలు ఎగిసి పడడంతో గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తోనే ప్రమాదం జరిగిందని బాధితులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.



అగ్నిప్రమాదంలో కాలిబూడిదైన షెడ్లు

తురాటి గ్రామంలో క్రికెట్ టోర్నీ



గెలుపొందిన జట్లకు ప్రైజ్‌మనీ అందజేస్తున్న దృశ్యం

నర్సాపూర్(జి), మార్చి 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తురాటి గ్రామంలో ఉగాది పండుగ రోజు సట్ల భూమన్న స్మారక క్రికెట్ టోర్నమెంట్ సట్ల భూమన్న చిన్న కుమారుడు సట్ల చిన్న రాజు (దుబాయ్ రాజు) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో తురాటి గ్రామం నుంచి నాలుగు జట్లు పాల్గొన్నాయి. చివరికి ఫైనల్‌లో 2 తలబడగా తురాటి సీ టీం విజేతగా నిలిచింది. రన్నరఫ్‌గా తురాటి బి.టీమ్ నిలిచాయి. రెండు జట్లకు ప్రైజ్‌మనీ ఇచ్చారు. కార్యక్రమంలో తురాటి గ్రామపెద్దలు, గ్రామ యువకులు పెద్దసంఖ్యలో పాల్గొని క్రికెట్ టోర్నమెంట్‌ని విజయవంతంగా పూర్తిచేశారు.

బాసర వేద పండితునికి ఉగాది పురస్కారం



అవార్డు స్వీకరిస్తున్న నవీన్ శర్మ

బాసర, మార్చి, 30 : (ఆంధ్రజ్యోతి) : బాసర సరస్వతీ దేవస్థానంలో సామవేద పండితులుగా పనిచేస్తున్న నవీన్ శర్మ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉగాది పండుగ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యార్ చేతుల మీదుగా సత్కారం పొంది అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా నవీన్‌శర్మను దేవస్థాన వైదిక బృందం అభినందించారు.

బాసర అమ్మవారికి వెండి వీణ బహూకరణ



వెండి వీణను అందజేస్తున్న దాతలు

బాసర, మార్చి, 30 : (ఆంధ్రజ్యోతి) : బాసర సరస్వతీ అమ్మవారికి ఆదివారం నిజామాబాద్‌కు చెందిన భక్తులు వెండి వీణను బహుకరించారు. శ్రీదేవి- సంతోష్ దంపతులు వీణాను అందించి మొక్కు చెల్లించారు. 4 కేజీల వెండితో తయారు చేసిన ఈ వీణ ఖర్చు రూ. 5 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. ఈ వీణాను దాతలు ఆదివారం అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అధికారులకు అందజేశారు.

తలబడిన మల్లయోధులు



విజేతకు బహుమతి ప్రధానం అందజేస్తున్న దృశ్యం

కుభీర్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం కుభీర్‌లో ఆదివారం కుస్తీ పోటీలు అలరించాయి. ఉగాదిపర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం విఠలేశ్వర ఆలయం ఆధ్వర్యంలో కుస్తీపోటీలు నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగానే ఆదివారం నిర్వహించిన కుస్తీపోటీల్లో మల్లయోధులు తలబడ్డారు. పక్క రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి సైతం మల్లయోధులు పాల్గొన్నారు. మొదటి బహుమతిగా రూ.5వేలు, రెండో బహుమతిగా రూ.3వేలు అందించారు. ఈ కుస్తీ పోటీలను తిలకించడానికి మండలంలోని ఆయా గ్రామాల గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కుస్తీ పోటీలను తిలకించారు.

కుంటాల ఎస్సైగా అశోక్



ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన అశోక్

కుంటాల, మార్చి, 30 : (ఆంధ్రజ్యోతి) : కుంటాల ఎస్సైగా వీ.అశోక్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు ఇక్కడ పనిచేసిన భాస్కరా చారి బదిలీపై నిజామాబాద్ వెళ్లగా ఆయన స్థానంలో అశోక్ నిర్మల్ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు.